# ప్రతిష్టాత్మకంగా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక అమలు చేయాలి

- 5కే రన్‌లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్
- మున్సిపల్ రీజినల్ డైరెక్టర్ శ్రీనివాస్ రావ్




**గుమ్మడిదల, మార్చి 10 (సిరి న్యూస్)** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ద్వారా గుమ్మడిదల మున్సిపాలిటీ రూపురేఖలు మార్చేందుకు కృషి చేస్తామని మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్ తెలిపారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయం నుంచి బొంతపల్లి కమాన్ వరకు నిర్వహించిన 5కే రన్ కార్యక్రమంలో మున్సిపల్ రీజినల్ డైరెక్టర్ శ్రీనివాస రావు, మున్సిపల్ కమిషనర్ దశరథ తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపాలిటీల సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం 99 రోజుల ప్రత్యేక ప్రణాళికను అమలు చేస్తున్నదని తెలిపారు. మున్సిపాలిటీ అభివృద్ధి కోసం కౌన్సిలర్లతో కలిసి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, వార్డులను పారదర్శకంగా అభివృద్ధి చేస్తామని అన్నారు. పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టడంతో పాటు పచ్చదనాన్ని పెంపొందించి, మున్సిపాలిటీలో ఉన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ప్రజల్లో ఆరోగ్య చైతన్యం పెంపొందించేందుకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు ఉపయోగపడుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా యువత ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టి క్రీడలు, వ్యాయామం వంటి కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ దశరథ, కౌన్సిలర్లు మూడు చింతల నరేందర్ రెడ్డి, కత్తుల రమేష్, జైపాల్ రెడ్డి, చక్రపాణి, సురభి కుమార్ గౌడ్, గ్రామస్తులు రవీందర్ రెడ్డి, సంతోష్ రెడ్డి, దోమడుగు మద్ది శేఖర్ రెడ్డి, ఐలేష్, రవి, శ్రీనివాస్, మంద పవన్ కుమార్, రవీందర్ రెడ్డి, మున్సిపాలిటీ వార్డు కార్యాలయ అధికారులు ప్రభాకర్, రాములు తదితరులు పాల్గొన్నారు.

# 261 సర్వే నంబర్ రైతుల భూములపై ఉత్తర్వులు నిలిపివేయాలి

- మున్సిపల్ కమిషనర్, తహసిల్దార్ కు వినతి పత్రం



**గుమ్మడిదల, మార్చి 10( సిరి న్యూస్ ):** గుమ్మడిదల పురపాలక సంఘం పరిధిలోని అన్నారం గ్రామంలో గల 261 సర్వే నంబర్ లో సాగు చేస్తున్న నిరుపేదల రైతుల భూములను టీజీఐఐసీకి అప్పగించవద్దు అంటూ అన్నారం గ్రామానికి చెందిన రైతులు గుమ్మడిదల మున్సిపల్ కమిషనర్, తహసిల్దార్ వినతి పత్రాన్ని అందజేశారు. గుమ్మడిదల పురపాలక సంఘం పరిధిలోని అన్నారం 261 సర్వే నంబర్లు రైతులు సాగు చేస్తున్న వ్యవసాయ భూములను టి జి ఐ ఐ సి కి తీసుకుంటున్నారని ప్రచారం జరుగుతున్నందున దీనితో రైతులు తమ భూములను కోల్పోవాల్సిన పరిస్థితి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై మంగళవారం అన్నారం గ్రామానికి చెందిన రైతులు మున్సిపల్ కమిషనర్ దశరథకు, మండల తహసిల్దార్ పరమేశంకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ భూములను తీసుకోవడం మూలాన జీవనోపాధిని కోల్పోయి తమ బతుకులు రోడ్డు పాలు కావాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని రైతులు వాపోయారు. ఈ విషయంలో అధికారులు స్పందించి తమ భూములను టీజీఐసీకి తీసుకోకుండా చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు మురళి, కిషన్, సంజీవరెడ్డి, మండల బిజెపి పార్టీ అధ్యక్షులు ఐలేష్, రైతులు పాల్గొన్నారు.

# మహిళ దారుణ హత్య !

## ఏడుపాయల్లో ఘటన

**పాపన్నపేట్ మార్చ్ 10 (సిరి న్యూస్):** ఓ మహిళను గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేసిన సంఘటన ఏడుపాయల వద్ద మంగళవారం చోటు చేసుకుంది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం. కొడుపాక గ్రామానికి చెందిన బ్యాగరి సులోచన (35) కొన్నేళ్ల క్రితం భర్త మృతి చెందడంతో అప్పటి నుంచి కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తుంది. మెదక్ లో కూలీ పనులకు వెళ్తూ జీవిస్తుంది.కాగా సోమవారం ఉదయం ఇంట్లో నుంచి కూలీ పనుల కోసం వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. దీంతో ఇంటి వద్ద ఉన్న కుమారుడు రాజేష్ బంధువులకు సమాచారం అందించాడు.చుట్టూ పక్కల వెతికారు.ఆచూకీ లభించలేదు. మంగళవారం ఉదయం అటుగా వెళ్లిన స్థానికులు ఏడుపాయల సమీపంలోని చెలిమకుంట వద్ద అనుమానాస్పద స్థితిలో ఓ మహిళ మృతదేహాన్ని గమనించి పోలీసులకు సమాచారం అందించారు.పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు.మృతురాలి ముఖంపై కర్రతో దాడి చేసిన బలమైన గాయం ఉండడంతో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేసి ఉంటారని భావిస్తున్నారు.మృతురాలి సోదరుడు దేవయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

- జిల్లా అదనపు కలెక్టర్ నగేష్

**మెదక్ మార్చి10(సిరిన్యూస్)** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని,ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు.మంగళవారం మెదక్ పట్టణంలోని 26 వార్డు లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమన్నీ చేపడుతున్నట్లు చెప్పారు. ప్రజలంతా పరిశుభ్రత పాటించాలని, పిచ్చి మొక్కలను తొలగించాలన్నారు. అనంతరం ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ,వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాలు

- అశ్వవాహన సేవలో స్వామివారి ఊరేగింపు
- భక్తులతో కళకళలాడిన ఆలయ ప్రాంగణం



**గుమ్మడిదల, మార్చి 10 (సిరి న్యూస్ ):** గుమ్మడిదల పురపాలక సంఘం పరిధిలోని బొంతపల్లి భద్రకాళి సమేత వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధల నడుమ అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రతీరోజూ స్వామివారిని, అమ్మవారిని విభిన్న వాహనాలపై శోభాయమానంగా అలంకరించి ఆలయ పరిసరాల్లో ఊరేగింపుగా తీసుకువచ్చి భక్తులకు దర్శనమిస్తున్నారు. ఉత్సవాలను తిలకించేందుకు గ్రామా ప్రజలే కాకుండా పరిసర ప్రాంతాల నుంచి కూడా భక్తులు భారీగా తల్లి రావడంతో ఆలయ ప్రాంగణం కిటకిట ఆడుతుంది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మద్ది ప్రతాప్ రెడ్డి, ధర్మకర్తలు అశోక్, భాస్కర్ గౌడ్, ఆలయ సిబ్బంది సోమయ్య, స్థానిక నాయకులు ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## అశ్వవాహన సేవలో స్వామివారు

బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి అశ్వవాహన సేవను ఘనంగా నిర్వహించారు. అశ్వవాహనంపై స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి ఆలయ ప్రాంగణంలో శోభాయాత్రగా తీసుకువచ్చారు. వాహనసేవను దర్శించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి హారతులు సమర్పించారు. ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ దండకాలు వేస్తూ, శివనామ స్మరణ గీతాలను ఆలపిస్తూ వాహన సేవను ముందుకు నడిపించారు. భక్తులు "హర హర మహాదేవ", "వీరభద్ర స్వామికి జై" నినాదాలతో ఆలయ పరిసరాలను మార్మోగించారు.

# గుమ్మడిదల యాదవ సంఘం అధ్యక్షులుగా బాలరాజ్ యాదవ్



**గుమ్మడిదల, మార్చి 10 ( సిరి న్యూస్):** గుమ్మడిదల యాదవ సంఘం అధ్యక్షులుగా మద్దెటి బాలరాజు యాదవ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం గుమ్మడిదల పురపాలక సంఘం పరిధిలోని యాదవ సంఘం భవనంలో అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా పోతార్ల రాములు యాదవ్, ఉపాధ్యక్షులుగా కావలి ఆనంద్ యాదవ్, జీడి మహేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా కావలి ప్రభాకర్ యాదవ్, సంయుక్త కార్యదర్శిగా చిన్న మల్లేష్ యాదవ్, నర్సింగరావు యాదవ్, రాహుల్ యాదవ్, కోశాధికారిగా మద్దటి మల్లేష్ యాదవ్, కావలి మల్లేష్ యాదవ్, సలహాదారులు జీడి సత్తయ్య యాదవ్, రాజేశ్వరి యాదవ్, సిద్దులు యాదవ్, కావలి మధుసూదన్ యాదవ్, కార్యవర్గ సభ్యులుగా బుచ్చయ్య యాదవ్, హనుమంతరావు యాదవ్, మల్లేష్ యాదవ్, నాగేష్ యాదవ్, నారాయణ యాదవ్, మద్దెటి మల్లేష్ యాదవ్, మల్లేష్ యాదవ్, బాలకృష్ణ యాదవ్, మురళి యాదవ్, వాసు యాదవ్ రమేష్ యాదవ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

